నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 15 మే 2024 8 పేజీలు


# సి.బి.యస్.ఇ 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో

# అత్యుత్తమ మార్కులతో అల్ఫోర్స్ జయకేతనం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

నిన్న ప్రకటించిన 10, 12వ తరగతి ఫలితాల్లో ఆల్ఫోర్స్ సి.బి.యస్.ఇ. కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ సి.బి.యస్.ఇ 10వ తరగతితో పాటు 12వ తరగతి ఫలితాల్లో 100% ఉతీర్ణత సాధించినదని హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులు అత్యుతమ మార్కులను సాధించారని అన్నారు. చక్కటి ప్రణాళికలతో, నిరంతర పర్యావేక్షణతో విద్యార్థులకు పలు దశల్లో పలు పరిక్షలు నిర్వహించి అంశాలలో పట్టు సాధించే విధంగా చేశామని అందుకు ఫలితంగా సి.బి.యస్.ఇ ఫలితల్లో పైచేయి సాధించడమే అని అన్నారు.

2లో..



# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

- ఈవియంలో భద్రంగా అభ్యర్థుల భవిష్యత్

2లో

- గతం కంటే పెరిగిన పోలింగ్ శాతం
- గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి






# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా ఉన్నారు. కరీంనగర్ , పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థులు గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో గతంతో పోలిస్తే కొంతమేర పోలింగ్ అధిక శాతం జరిగింది. ముఖ్యంగా యువత ఎన్నికల్లో ఓటు వేయడానికి ఉత్సాహం చూపారు. బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రధాన మోడీ చేసిన అభివృద్ధి పనులు గెలిపిస్తాయని తద్వారానే తమకు ఎక్కువ ఓట్లు వచ్చి అధిక మెజారిటీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వారు రాష్ట్రంలో ఏర్పడిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనకు , ఆరోగ్యారెంటీలకు ప్రజలు సానుకూలంగా ఉన్నారని కావున గెలుపు తమదే అని విశ్వసిస్తున్నారు. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశారనీ ప్రజలు ఆ పార్టీలను నమ్మడం లేదని తిరిగి బిఆర్ఎస్ పూర్వ వైభవం వస్తుందని ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల కౌంటింగ్ తో ఎవరి కలలు నిజమవుతాయో తెలుస్తుంది.








## అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లు

**- మంత్రికి చిత్తశుద్ధ ఉంటే చిన్న కాళేశ్వరానికి నిధులు వచ్చేవి - రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత తీసుకున్నం**

**- కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయి బీఆర్ఎస్‌నే ఆదరించిండ్లు - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య పెద్దపల్లి - మంథని**



పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన మంత్రి ఈ ప్రాంత అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఐదేళ్లు పదవి పోయి, మరో ఐదేళ్ల అధికారంలో లేకుండా ఉండి అధికారంలోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొసలి కన్నీళ్లు కార్చి అధికారంలోకి వచ్చారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టకుండా ప్రజలను భయాందోళనలకు గురిచేసే విధంగా ఇప్పటి వరకు 35ఎంఎం ట్రయల్ మాత్రమే చూశారు ఇక ముందు 70ఎంఎం సినిమా చూపిస్తానని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లో చిన్న కాళేశ్వరం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం, తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు నిర్మాణం కోసం నిధులు తీసుకురావాలనే ఆలోచన చేయలేదన్నారు. ఐదు మాసాల్లో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచన చేసిఉంటే ఓడేడ్ బ్రిడ్జి కూలిపోయేది కాదని ఆయన అన్నారు. కేవలం మూడు నాలుగు కోట్ల నిధులు తీసుకు రావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యాడని ఆయన విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై రౌడీ షీట్లు ఎలా ఓపెన్ చేయాలని, ఇక్కడ ఉన్న సంపదను ఎలా తరలించాలనే ఆలోచన చేశారని ఆయన వివరించారు. మంథని నుంచి మొదలు మహదేవ్‌పూర్ వరకు ఇసుక అక్రమ రవాణాను ప్రోత్సహించారని, ఎక్కడ చూసినా ఇసుక డంపులే దొరుకుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ఐదు మాసాల కాలంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టకుండా కాలం వృదా చేశారన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఇక్కడ మంథని ఎమ్మెల్యే ఒక్కటేనని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈనాడు ఎన్నికల సమయంలో రాజ్యాంగం మారుస్తారని బీజేపీపై విషప్రచారం చేస్తున్నకాంగ్రెస్‌కు బుద్ది చెప్పేలా రాజ్యాంగంపై అవగాహన కల్పించే బాధ్యత తామే తీసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం గురించి తెలియక పోవడం మూలంగానే 50ఏండ్లుగా మూడు ఓట్లు ఉన్న ఒక్క కుటుంబం, మూడు వందలు ఉన్న ఒక్క కులం, కాంగ్రెస్ పార్టీ ఇంత పెద్ద సమాజాన్ని ఏలుతోందన్నారు. తాము పట్టుమని పదిమంది ఉన్నా పిడికిలి బిగించి పోరాటంచేస్తామన్నారు. భయానికో ప్రలోభాలకో పదవుల కోసం పార్టీ మారినోళ్లు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, పార్టీ మారినోళ్ల ఇంట్లో పించన్ రావాలన్నా, రైతుబంధు రావాలన్నా, ఇతర పథకాలు రావాలన్నా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని గుర్తించాలన్నారు. పార్టీ మారినా వారు తల ఎత్తుకునేలా చేసేది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తించాలన్నారు. గ్యారెంటీ పథకాలు, హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజల్లో విశ్వసం కోల్పోయిందని, ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై నమ్మకం లేక బీఆర్ఎస్ పార్టీని ఆదరించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజలు మద్దతుగా నిలిచారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పార్టీకి భయపడకుండా పార్టీని కాపాడుకునేందుకు ప్రయత్నం చేసి నిలబడ్డ ప్రతి కార్యకర్తతో పాటు ప్రజాసంక్షేమం, అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు మంగళవారం ఆ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరు కాగా, ఆయనకు రాజ్ ఠాగూర్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలకు స్వామి వారి శేష వస్త్రాలను మంత్రి శ్రీధర్ బాబు అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.





## సి.బి.యస్.ఇ 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో అల్ఫోర్స్ జయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

### 10వ తరగతి ఫలితాలు

వి.శ్రేయాష్ రెడ్డి, జె. చైత్ర 500 మార్కులకు 493 మార్కులు సాధించి 98.6% తో అగ్రస్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకోవడం జరిగినదని చెప్పారు. ఎ. అక్షయ 487 మార్కులు, ఎం. లక్ష్మి నంయుక్త 487 మార్కులు, 97.4%, జి. సహస్ర, డి. రుత్విక్, జి. లాన్యశ్రీ 486 మార్కులు 97.2%, జె. నరయు, టి. స్వరజ్ఞ 485 మార్కులు 97%, తదితర విద్యార్థులు చాలా ప్రశంసనీయు మార్కులు సాధించడం చాలా అభినందనీయమని చెప్పారు. 219 మంది విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని, 100% ఉతీర్ణత సాధించినదని చెప్పారు.

### 12వ తరగతి ఫలితాలు

యన్. హేమంత్ 483 మార్కులు సాధించి 96.6% తో అగ్రస్థానంలో నిలిచాడని, సుబోద్ చౌదరి 476 మార్కులు 95.2%, సాయి మంజునాథ్ రెడ్డి 476 మార్కులు 95.2%, జి. లహరి 476 మార్కులు 95.2%, వి. శ్రీముఖి 472 మార్కులు 94.4% సాధించారని తెలిపారు. 12 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేస్తు 100% ఉతీర్ణత సాధించడం గొప్పనైనదని చెప్పారు. అద్భుత విజయాలకై ఎల్లవేళల కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలని అందజేసి, భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ విజయం తథ్యం.

**- బిజెపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజల మనసులో భారతీయ జనతా పార్టీ కి సుస్థిర స్థానం ఏర్పడిందని, జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మారుమూల పల్లె ప్రాంతాలకు కూడా చేరిందని, పల్లెల్లో, గ్రామాల్లో బిజెపి హవా కొనసాగిందని , ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ విజయం తథ్యమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ లు బిజెపిని అస్థిరపరచడానికి, ఓటర్లను మద్యం డబ్బుతో ప్రలోభ పెట్టడానికి అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న వాళ్లకు ఎన్నికల్లో సమాధానం దొరుకుతుందన్నారు. ప్రతి పల్లె కు, గ్రామానికి బిజెపి చేరిందని, ప్రజల మనసులో మోడీ ప్రభుత్వం పై చెరగని సుస్థిర స్థానం ఏర్పడిందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ఉండాలి, కరీంనగర్లో ఎంపీ బండి సంజయ్ యే ఉండాలనే ఆకాంక్ష ప్రజలందరిలో కనిపించిందని, అందుకే జరిగిన ఎన్నికల్లో ప్రజలంతా బిజెపి వైపు చూశారని తెలిపారు. కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఒక్కడిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ , బిఆర్ఎస్ లు అనేక కుట్రలు చేశారని , మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మత రాజకీయాలతో రెచ్చగొట్టిన, ప్రస్తుత ముఖ్యమంత్రి రిజర్వేషన్ల రద్దు అంశంతో ప్రజలను రెచ్చగొట్టాలని ప్రయత్నం చేసిన అవి ఫలించ లేదన్నారు. ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ విజయం తథ్యమని, ఆయన భారీ మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం, మోడీ, బండి సంజయ్ కుమార్ పై నమ్మకంతో కరీంనగర్ పార్లమెంట్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్నికల సిబ్బందిపై లాఠీచార్జి అన్యాయం

**సూర్య జగిత్యాల**

భారతదేశ పద్దెనిమిదవ పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లో లాఠీచార్జి చేయడం దారుణమని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి గంగధారి మహేష్, సర్వ సతీశ్ ,గొల్లపల్లి మహేష్ గౌడ్ లు సంయుక్తంగా మంగళవారం ప్రకటన లో అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై లాఠీచార్జి చెయ్యడం అనేది ఓడ ఎక్కేదాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడి మల్లన్న అనే సామెత ను నిజం చేసినట్లు గా ఉందని ఎన్నో వ్యయప్రయసాలను ఇబ్బందులను ఎదుర్కొని 1951 సంవత్సరం నుండి నేటి వరకు ప్రతి ఎన్నికల ను విజయవంతం చేయుట లో ఉద్యోగఉపాధ్యాయుల కృషిని అభినందించాల్సిన చోట లాఠీలతో దెబ్బలు కొట్టించడం దారుణం అని వెంటనే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జరిగిన సంఘటన పై విచారణ చేసి బాద్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహించిన వారికి ఒకే విధమైనరెమ్యూనరేషన్ చెల్లింపు లో జరిగిన పొరపాట్ల ను సరిచేయలని,సిబ్బంది అందరికి డ్యూటీ సర్టిఫికెట్ అందేలా చూడాలని,అలాగే భవిష్యత్ లో ఎన్నికల నిర్వహణ ఎలా ఉంటే బాగుంటుందని ప్రస్తుతం జరిగిన ఎన్నికల సమయంలో జరిగిన పొరపాట్ల పై అన్ని స్థాయి లోని సిబ్బంది తో సమీక్ష చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్,బోగ శ్రీనివాస్, జనార్దన్,విరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్,వంశీ, రవి,సుధాకర్, శంకర్,సాయిరెడ్డి, అభయ్ రాజ్,శ్రీనివాస్, విజయ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై పల్టీలు కొట్టిన కారు

**సూర్య మేడిపల్లి**



మండలకేంద్రంలో నీ జాతీయ రహదారిపై మంగళవారం రోజు రెండు కార్లు డీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ఏ పి 15బి ఎన్ 5040 నెంబర్ గల కారు మూడు పల్టీలు కొట్టి బోల్తా పడింది.ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.మెట్పల్లి కి చెందిన బర్ల దివాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు పుణ్య క్షేత్రం వెళ్లి తిరిగి వస్తుండగా మేడిపల్లి శివారులో వీరి కారు ను ఎదురుగా వస్తున్న టీ ఏస్16ఈబీ3691 నెంబరు గల కారు డీ కొట్టింది.ఈ ప్రమాదంలో దివాకర్ కారులో ఉన్న 5గురు కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు అయ్యాయి.ప్రమాదానికి కారణం అయిన కారులో ఉన్న వ్యక్తి మద్యం సేవించి కారు నడిపినట్లు తెలుస్తుంది.కారులో మద్యం సీసా ఉండటంతో మద్యం తాగి కారు నడపటం కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అనుకొంటున్నారు.కాగా సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

## 67.87 శాతం పోలింగ్ నమోదు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సోమవారం జరిగిన లోక్సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 57 వేల 192 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 83 వేల 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని 71.34 శాతం ఓటింగ్ నమోదు అయిందని, అలాగే రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 19 వేల 723 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 35 వేల 330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 61.59 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 39 వేల 699 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 67 వేల 750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98 శాతం పోలింగ్ నమోదు అయిందని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 2 లక్షల 30 వేల 786 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 258 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 73.34 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక లక్షా 93 వేల 778 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 32 వేల 787 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 68.53 శాతం , బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక లక్షా 76 వేల 514 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 25 వేల 255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.96 శాతం, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 78 వేల 738 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని, 60.84 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు ఉండగా 10 లక్షల 83 వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87 శాతం పోలింగ్ నమోదైందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

## కార్పొరేట్ కళాశాలల్లో చేరుటకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

2024 - 25 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ కళాశాలలో చేరుటకు అర్హులైన ఎస్సి, ఎస్టీ, బిసి, ఈబిసి, దివ్యంగ, మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 వ తరగతిలో 7.0 జిపిఏ మార్కులు పొంది ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిభా పాఠశాలలు, ప్రభుత్వ మున్సిపల్, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలు, సంక్షేమ రెసిడెన్సియల్, జవహర్ నవోదయ, బెస్ట్ అవేలబుల్ స్కూల్ లలో చదివిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈనెల15నుండి30 వరకు http://telanganaepass.cgg.gov.in ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాల న్నారు. 10 వ తరగతి పాస్ మెమో, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, బ్యాంక్ పాస్ బుక్, ఆదార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, స్టడీ సర్టిఫికెట్లు, బోనఫైడ్ సర్టిఫికెట్ జత చేయాలన్నారు

### రెండు లక్షల మెజార్టీతో

## గోమాసే గెలుపు ఖాయం

**-బిజెపి రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్**

**03 సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ రెండు లక్షల మెజారిటీతో కైవసం చేసుకోబోతున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తెలిపారు. మంగళవారం పెద్ద పెల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసేకు ఒక పెద్దపెల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోనే 50,000 మెజారిటీ రాబోతుందని అన్నారు. బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కష్టపడిన పార్టీ శ్రేణులకు ప్రదీప్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. పది సంవత్సరాల మోడీ నీతివంతమైన పాలనను ప్రజలు స్వాగతించి మరోసారి పట్టం కట్టబోతున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కు రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యమని, ఎస్సీ వర్గీకరణ పట్ల బిజెపి చిత్తశుద్ధితో ఉండడంతో దళితులంతా బిజెపి గెలుపు కోసం కృషి చేశారని తెలిపారు. 530 ఏళ్ల రామ మందిరం నిర్మాణ వివాదం మోడీ కృషితోనే పరిష్కారమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుదు శిలారపు పర్వతాలు యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, రాజన్న పటేల్, కోదాటి రమణ రావు, సంపత్ , నాగరాజు, మహేష్, కారేంగుల శ్రీనివాస్, రాజం మహంత, పోల్సాని సంపత్ రావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము దగ్ధం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది. బేతి రామ్మోహన్ రెడ్డి కి చెందిన కొట్టాం లో ఉన్నగడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పంటుకుని అగ్ని ప్రమాదం సంభవించగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు. రూ. 60 వేల విలువ చేసే గడ్డి కట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఫైర్ సిబ్బంది ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ జి మధు, లీడింగ్ ఫైర్ మాన్ జీ రవీందర్, డ్రైవర్ ఆపరేటర్ ఏ మల్లేశం, ఫైర్ మాన్లు బి శ్రీనివాస్ , కే మహర్షి, జి శ్రీనివాస్ పాల్గొన్నారు

## అదుపుతప్పి చెట్టును డీ కొట్టిన కారు

**సూర్య మేడిపల్లి**





మండకేంద్రంలోని జాతీయ రహదారిపై సురభి రైస్ మిల్లు దగ్గర మంగళవారం రోజు తెల్లవారు జామున కారు చెట్టును డీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందారు.మృతుడు ఎన్నమనేని సృజన్ కుమార్గా గుర్తిం చారు.కోరుట్ల నుండి మేడిపల్లికి వచ్చే మార్గ మజ్యలో ఈ ఘటన జరిగింది.విషయం తెలుసుకొన్న మేడిపల్లి పోలీసులు వాహనాన్ని రోడ్డుపై నుండి తొలగించి సృజన కుమార్ ను చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సృజన కుమార్ మృతి చెందారు. నిద్రమత్తులో కారును స్పీడ్ గా నడపటం వలన ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు అనుకొంటున్నారు.

## రామగిరి ఖిల్లాకు నిధులు కేటాయించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రముఖ పర్యాటక క్షేత్రమైన రామగిరి ఖిల్లా కు నిధులు కేటాయించాలని మంగళవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రంగం దశరథం కోరారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వచ్చిన సందర్భంగా మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రామగిరి ఖిల్లా కు గతంలో ఎంతో చరిత్ర ఉందని, గత ప్రభుత్వ హయంలో ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో అభివృద్ధి కొరకై నిధులు కేటాయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు దశరథం తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కాంగ్రెస్ నాయకులు సందేల కుమార్, మాదాసు శ్రీనివాస్, ఓజ్జ శ్రీనివాస్, గంధం రమేష్, రేగాల్ల రాజేశం,తీగల రాయమల్లు,శ్రీరాముల కుమార్, కొత్తూరి మోహన్, మాదాసు శ్రావణ్ కుమార్, సందెల శ్రీనివాస్,నాంపల్లి కుమార్,పిడుగు సతీష్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని దేవాలయ వార్షికోత్సవానికి వెళుతున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారి లో కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జూన్ 4న కరీంనగర్ ఫలితాలు షాక్ ఇవ్వబోతున్నయ్

- హిందువులంతా ఏకమైతే ఫలితాలెలా ఉంటాయో కరీంనగర్ ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు
- ఆరోజు కేసీఆర్ డాక్టర్లను పక్కనపెట్టుకుంటే బెటర్
- ప్రభుత్వం ఇకనైనా హామీల అమలుపై దృష్టి సారించాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన సంజయ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జూన్ 4న వెలువడే కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ తోపాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు షాక్ ఇవ్వబోతున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. తనను ఓడించేందుకు ముస్లింలంతా ఏకం కావాలంటూ కేసీఆర్ పిలుపునిచ్చారని, హిందువులంతా ఏకమైతే ఏ విధమైన ఫలితాలు వస్తాయో జూన్ 4న తేలుతుందన్నారు. "ఆరోజు ఫలితాలను చూసి తట్టుకునే శక్తి కేసీఆర్ కు ఉండాలని కోరుకుంటున్నా. ఎందుకైనా మంచిది ఇద్దరు డాక్టర్లను పక్కన పెట్టుకుంటే మంచిది. ఆయన నిండు నూరేళ్లు బతకాలని కోరుకుంటున్నా"అని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో గెలవడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డదారులు తొక్కిందని, మోదీపైనా, బీజేపీపైన విషం చిమ్మడం ద్వారా ప్రజలను తీవ్రమైన భయాందోళనలకు గురిచేసిందన్నారు. ఎన్నికలు ముగిసినందున ఇకనైనా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని కోరారు. ముఖ్యంగా రుణమాఫీతోపాటు 6 గ్యారంటీల అమలుకు అవసరమైన నిధులను సేకరించడంతోపాటు విధివిధానాలను రూపొందించుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తే పూర్తిస్థాయిలో సహకరిస్తామని, లేనిపక్షంలో కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో మంగళవారం బండి సంజయ్ ఎంపీ కార్యాలయంలో కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. కొద్దిసేపు ముద్దులు అల్లుడు చిన్నారి శ్రీనిక్ ను స్కూటీపై కాసేపు కరీంనగర్ రోడ్లపై తిప్పారు. బేకరికి తీసుకెళ్లి స్నాక్స్ తిన్నారు. సాయంత్రం కార్యకర్తల కోరిక మేరకు టవర్ సర్కిల్ వద్దకు వచ్చారు. అక్కడున్న దుకాణాలకు వెళ్లి వ్యాపారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం రాజు టీ స్టాల్ వద్ద కార్యకర్తలతో కలిసి టీ తాగారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ పూర్తయ్యింది. ప్రజా తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో భద్రంగా ఉంది. ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నరేంద్రమోదీని ప్రధాని చేయాలనే సంకల్పంతో ఓటేసిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యంగా బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులతోపాటు ధర్మ రక్షణ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ, మీడియాకు హృదయపూర్వక అభినందనలు. అధికారులు, పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేశారు. కానీ కొద్దిమంది పోలీసులు, అధికారులు కావాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ కు వత్తాసు పలికారు. కావాలని బీజేపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. ఇకనైనా నిబంధనల ప్రకారం పనిచేయాలని కోరుతున్నానని అన్నారు. ఇగ అధికార కాంగ్రెస్ నేతలను కోరేదొక్కటే. మోదీని, బీజేపీపట్ల ఉన్న అక్కసునంతా వెళ్లగక్కారు. తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. అయినా అన్నీ భరించినం. అధికార పార్టీ నాయకులు స్థాయి దిగజార్చుకుని వ్యవహరించారు. లేనిపోని అబద్దాలను ప్రచారం చేసి ప్రజలను భయాందోళనలకు గురిచేశారు. రిజర్వేషన్లు, హైదరాబాద్ యూటీ విషయంలో పచ్చి అబద్దాలాడారు. కాంగ్రెస్ వ్యవహార శైలియే వారి కొంప ముంచిందని అన్నారు. ఎన్నికల్లో అక్రమాలు చేశారు. దౌర్జన్యం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి భిన్నంగా ఓటర్లకు నేరుగా మందు, మనీ పంపిణీ చేశారు. ఎన్నికల సంఘం అడ్డుకోవడంలో విఫలమైంది. అయినా ప్రజలు తీర్పు ఇచ్చేశారు... ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలనీ అన్నారు. వడ్ల సేకరణ పూర్తి కావొస్తుంది. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా ఎంత మంది రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేశారు? అట్లాగే ఆరోగ్యశ్రీ బకాయిలు రిలీజ్ చేయకపోవడంతో పేదలకు ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు చికిత్స చేయడం లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఆర్టీసీ కార్మికులకు ప్రతినెలా 1వ తేదీని జీతాలివ్వంతోపాటు వారి బకాయిలు, పీఆర్సీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి. అందుకోసం తగిన డెడ్ లైన్ పెట్టుకుని అమలు చేయాలి. హామీలు నెరవేస్తే పూర్తిగా సహకరిస్తాం. లేనిపక్షంలో ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కిషన్ రెడ్డి నాయకత్వంలో క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని అన్నారు. నన్ను ఓడించడానికి ముస్లింలంతా ఏకం కావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. మరి హిందువులంతా ఏకమై ఓట్లు వేస్తే తీర్పు ఎలా ఉండబోతుందో జూన్ 4న వెలువడే ఫలితాలు చెప్పబోతున్నాయి. మరి ఆ తీర్పు దెబ్బకు కేసీఆర్ తట్టుకుంటాడా? లేదా? చూడాలి. కరీంనగర్ ప్రజలు షాక్ ఇవ్వబోతున్నరు. దయచేసి డాక్టర్లను పక్కన పెట్టుకోవాలని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.





## ఈనెల 16 నుండి బీరన్న కళ్యాణ ఉత్సవాలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 16వ తేది గురువారం నుండి 23వ తేదీ వరకు యాదవ సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ లోని బీరన్న దేవాలయంలో బీరన్న కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మక్కపల్లి కుమారస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరేణి సమ్మయ్యలు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరన్న కళ్యాణ ఉత్సవాలలో భాగంగా ఈనెల 16న పోచమ్మ బోనాలు, 17 నుండి 19 వరకు బీరన్న కు సాంప్రదాయం ప్రకారం కార్యక్రమాలు, 20 న బీరన్న కామరతి ల కళ్యాణం, 21 న నాగవెల్లి బోనాలు, 22న నాగవెల్లి పట్నాలు, 23న ఎట్టి మూల్లెలతో కళ్యాణ మహోత్సవం ముగుస్తుందని, స్వామి కార్యానికి యాదవ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తొర్రి చిన్న సమ్మయ్య, భాషబోయిన సదానందం, భాష బోయిన ఓదెలు, గంద్రకోట రమేష్, గంద్రకోట సారయ్య, మక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం కు ఘనస్వాగతం పలికిన నేతలు

**సూర్య మంథని రూరల్**

మంగళవారం మంథని నియోజకవర్గములోని కాటారం మండలం ధన్వాడ గ్రామముల శ్రీ దత్తాత్రేయ, ఆలయ మూడవ వార్షికోత్సవ శివపార్వతి, గణపతి, ఆదిత్య నందికేశ్వర భక్తాంజనేయ ఆలయ వార్షికోత్సవ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మంథని పాత పెట్రోల్ బంక్ వద్ద ఘన స్వాగతం పలికిన పలికారు కాంగ్రెస్ శ్రేణులు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్కకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రామారావు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్ మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి సురేష్ రెడ్డి కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ ఎంపీపీ కొండా శంకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కూర కోటేష్ పర్వతాలు యాదవ్ శ్రీపతి బాలయ్య వీకే రవి గుండ పాపారావు నక్క శంకర్ రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# తన గెలుపు కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు

-తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ -బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీమంత్రి 'కొప్పుల'

**సూర్య-గోదావరిఖని:**

ఎన్ని అవాంతరాలు సృష్టించినా, కుట్రలు చేసినా.. పట్టుదలతో తన గెలుపు కోసం పనిచేసిన బీఆర్ఎస్ కుటుంబసభ్యులకు, పార్టీ కోసం మొక్కవోని దీక్షతో శ్రమించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు, సోషల్ మీడియా వారియర్స్ అందరికీ బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి తన అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేసిన రోజు నుండి పోలింగ్ ముగిసే సమయం వరకు అహర్నిశలు తన గెలుపు కోసం పనిచేసిన వారిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని అన్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ



నియోజకవర్గాల ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అఘాయిత్యాలు, అరాచకాలు రోజురోజుకు శృతిమించుతున్నాయని, వారి కుట్రలను కుతంత్రాలను ఎప్పటికప్పుడు తిప్పికొడతామని చెప్పారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరోగ్యలను అమలు చేసే అంతవరకు ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని, 420 హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సదుపాయాల కల్పనకు నిరంతరం పోరాడుతూనే ఉంటామని, పాలు ఎంపీగా గెలిస్తే మినహాయింపు కోసం పార్లమెంటులో కచ్చితంగా కొట్లాడుతానని చెప్పారు. సింగరేణి సంస్థలు పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు వచ్చే విధంగా కృషి చేస్తానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల కోసమే తాను ఉన్నానని వాస్తవ విషయాన్ని అందరూ గమనించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు పిటి.స్వామి, గోపు ఐలయ్య యాదవ్, కార్పొరేటర్ పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, తోట వేణు తదితరులు పాల్గొన్నారు.

సూర్య దినపత్రిక
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 15 మే 2024




# పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ -జాతీయ పార్టీలను దీటుగా ఎదుర్కొన్నాం

## -బిజెపిని గెలిపించేందుకే రేవంత్ రెడ్డి ఎక్కువ కష్టపడ్డాడు - రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

సూర్య రాజన్న సిరిసిల్ల

పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ శ్రేణులు అద్భుతంగా పనిచేసే జాతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించాయని అన్నారు. తమ అధినేత కేసిఆర్ చేసిన రోడ్ షోలు, బస్సు యాత్రలతో ప్రజల్లో చైతన్యం వచ్చి బిజెపి, కాంగ్రెస్లను ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారన్నారు. బిఆర్ ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను లాక్కుపోయినా కార్యకర్తలు మాత్రం పార్టీ కోసం అలుపెరగకుండా కష్టపడ్డారని కితాబిచ్చారు. ప్రస్తుతం రెండు జాతీయ పార్టీలకు కూడా స్పష్టమైన మెజారిటీ వచ్చే అవకాశం లేదని, కేంద్రంలో ప్రాంతీయ పార్టీల హవానే కొనసాగనుందని ఈ సందర్భంగా కేటీఆర్ జోస్యం చెప్పారు. బిజెపి కాంగ్రెస్ లకు పోటీ చేయడానికి అభ్యర్థులే లేరని బిజెపిలో ఐదు మంది,కాంగ్రెస్లో ఆరు మంది అభ్యర్థులు తమ పార్టీ నుంచి వెళ్ళిన వారేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని,ఆ విషయం పార్లమెంటు ఎన్నికల్లో చూడనున్నామని అన్నారు. రెండు జాతీయ పార్టీలకు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారని ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ అభ్యర్థులను గెలి పించుకునే కన్నా బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ఎక్కువ కష్టపడ్డాడని ఎద్దేవా చేసిన కేటీఆర్,చాలాచోట్ల కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని ఆరోపించారు.జాతీయ పార్టీలు ఎంత కుట్ర చేసినా రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ వెంటే ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కైవసం చేసుకోబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు నేలకొండ అరుణ రాఘవరెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళాచక్రపాణి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తుల వాహనాలకు పార్కింగ్ స్థలం లేదు

## - భీమేశ్వర సదన్ సెల్లార్ పార్కింగ్ స్థానిక ప్రజలకే అంకితం

## - భక్తుల వాహనాలకు భద్రత లేదా? -ఆవేదన వ్యక్తంచేస్తున్న పలువురు భక్తులు

సూర్య వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి దేస్థానానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు ప్రతినిత్యం వేములవాడ పట్టణానికి విచ్చేస్తుంటారు. భక్తులు విడిది చేసేందుకు స్వామివారి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర ఆలయం పక్కనే గల భీమేశ్వర సదన్ వసతిగృహ సముదాయంలో 56 గదులు,4 సూట్ గదులు నిర్మించి, భక్తులకు ఒక్కో సాధారణ గదికి 24 గంటలకు రూ.1350,సూట్ గదికి 24 గంటలకు రూ. 1700 చొప్పున ఆలయ అధికారులు గదులు అద్దెకు ఇస్తున్నారు.గదులు అద్దెకు తీసుకొని రుసుము చెల్లిస్తున్న భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి భీమేశ్వర సదన్ సెల్లార్ స్థలం మొత్తం స్థానిక ప్రజల ద్విచక్ర వాహనాలు,కార్లతో స్థలమంతా నిండిపోయిందని,తమ వాహనాలను పార్కింగ్ చేసేందుకు స్థలం లేదని, ఆరుబయట వాహనాలను పార్క్ చేస్తే పోలీసులు ట్రాఫిక్ చలానాలు విధిస్తున్నారని,ఇంత సొమ్ము చెల్లించి గది అద్దెకు తీసుకుంటే పార్కింగ్ స్థలాన్ని కూడా కల్పించరా? అని, మా వాహనాలకు భద్రత లేకుండా పోతుందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ నేపథ్యంలోఆలయ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...!



# దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కేటీఆర్

## - ఎన్నికల్లో డబ్బు పంపిణీపై మండిపడ్డ కేకే మహేందర్ రెడ్డి

సూర్య రాజన్న సిరిసిల్ల.



పార్లమెంటు ఎన్నికల్లో డబ్బు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభ పెట్టడం ద్వారా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మందు పంచను, డబ్బు పంపిణీ చేయనని ప్రతిసారి నీతులు చెప్పే కేటీఆర్ పార్లమెంటు ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసి రాజ్యాంగ వ్యవస్థను అవమానపరిచారని ధ్వజమెత్తారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లల్లో ఒక సిరిసిల్లలో మాత్రమే బిఆర్ఎస్ పార్టీ ఓటర్లకు డబ్బులు పంపి ప్రలోభాలకు గురి చేసిందని ఆరోపించారు. తన సిరిసిల్ల ప్రజలు తిరస్కరిస్తున్నారని పసిగట్టిన కేటీఆర్ డబ్బు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభ పెట్టారని ఆయన అన్నారు.ఈ విషయం సిరిసిల్ల పట్టణంలో ఏ ఓటర్ను అడిగినా, ఏ రాజకీయ నాయకుడిని అడిగినా చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే మద్యం,డబ్బు పంపిణీ పై బిఆర్ఎస్ కౌన్సిలర్ తోపాటు ఆ పార్టీ నాయకులకు పై రెండు కేసులు నమోదయ్యాయని, తమ వద్ద ఉన్న ఆధారాలతో తాము కూడా ఫిర్యాదు చేయబోతున్నామని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి వెల్లడించారు. కేటీఆర్ కు ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం ఉన్నా పార్లమెంటు ఎన్నికల్లో డబ్బుల పంపిణీ పై నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో నిలబడాలని ఈ సందర్భంగా కేకే సవాల్ విసిరారు.

# దాహార్తిని తీర్చడంలో సిపిఎం పార్టీ ముందంజ

సూర్య బోయినపల్లి



బోయిన్పల్లి మండల కేంద్రంలో మండల సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మార్చి 15న తీవ్రమైన ఎండల దృశ్య చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ నెల మే నెలలో ఇంకా దాదాపు 15 రోజులు తీవ్రమైన ఎండలు కొట్టు సందర్భంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇంకా కొద్ది రోజులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్ర కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుంది కాబట్టి మండల గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వచ్చు సందర్భంలో తమ దాహాన్ని తీర్చుకోవాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరఫున ప్రజలను కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు స్థానిక ఆటో కార్మికులు, పర్లపల్లి సుమన్, వాసం మనోహర్, పెగ్గర్ల సురేష్, కన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో

# పిడమర్తి పాత్ర అత్యంత క్రియా శీలకం

## -మాదిగ జెఏసి జిల్లాధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్

సూర్య వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు మాదిగ జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాదిగ జాక్ జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకుడు, విద్యార్థులను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ రాష్ట్ర మొదటి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా,తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. పిడమర్తి రవన్న పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యర్శి గుడిసె పవన్, వైస్ ప్రెసిడెంట్ లింగాల సుధాకర్, జింక శ్రీధర్,గుడిసె కరుణాకర్ గుడిసె ప్రభాకర్, నేదురు రమేష్,అజయ్,కార్తీక్,కళ్యాణ్, నరేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ అధ్వర్యంలో అన్నదానం..పండ్లు పంపిణీ

## - నిర్విరామంగా గత 1113 రోజులుగా అన్నదాన సేవలు

## - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

సూర్య వేములవాడ టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతల సహకారంతో నిర్విరామంగా గత 1113 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న,భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్థులకు అన్నదానం తో పాటుగా మామిడి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పేదలకు, అన్నార్థులకు,యాచకులకు నిత్యం నిర్వహించే అన్నదానసేవా కార్యక్రమానికి విరాళాలు అందించే దాతలు ట్రస్టు గూగుల్ పే,ఫోన్ పే నం : 8985588060 కు అందించాలని కోరారు.మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పోలాస రాజేందర్,చల్లా సత్తయ్య,ప్రమీల,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

